1

# దేవునికి కృతజ్ఞత

## (1 థెస్సలొనీకయులకు 1:1-5)

దేవునితో మనకు గల సంబంధమనేది మన జీవితాలకు మరియు మతానికి మూలమైనది. మనలను పూర్తిగా ఎరుగుటకును మరియు మనకేమికావాలో వాటిని యిచ్చుటకు కేవలము దేవుడు మాత్రమే జ్ఞానమును, శక్తిని మరియు ప్రేమను కలిగియున్నాడు. ఆయన కోరిన విధముగా స్పందించుటయనేది మనకు మంచిది మరియు ఆయనతోను మరియు యితరులతోను మనకుగల సంబంధమునకు మంచిది.

పౌలు, సిల్వాను, మరియు తిమోతియు గతములోను మరియు వర్తమానములోను థెస్సలొనీకయా సంఘముతో కలిగియున్న సంబంధమును గూర్చి మరియు క్రీస్తునందు దేవునితో వారికి గల సంబంధమును గూర్చి 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక మొదటి భాగము చెప్పుచున్నది. ఆజ్ఞలు (లేక) సిద్ధాంతముల వివరణలు లేని మరియు కేవలం వార్తలు కలిగియున్న మూడు అధ్యాయలను మన వాక్య భాగం 1:1-5 ప్రారంభిస్తుంది. ఏమి జరిగిందో మరియు ఏమి జరుగుచున్నదో దానిని గూర్చి మాత్రమే ఈ అధ్యాయాలు వివరించుచున్నవి. అందులో పాల్గొన్నవారి మధ్య ఉన్న సంబంధమును గూర్చి వారు "కేవలం" మంచి వర్తమానమును మాట్లాడుచున్నారు.

యితర వ్యక్తిగత లేఖలవలే, 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక కూడ రచయిత మరియు గ్రహిత మధ్యగల సంబంధమునకు ఆధారముగా ఉన్న సంఘటనలపైన దృష్టి సారించుచున్నది. ఈ లేఖకు మరియు క్రొత్త నిబంధనకు వెలుపల ఉన్న లేఖలకు మధ్య గల తేడా ఏమిటంటే, ఇది దేవునిచే ప్రేరేపించబడియున్నది కాబట్టి ఇది సంపూర్ణంగా సత్యం. దేవునికి ప్రీతికరమైన సంబంధాలను వృద్ధిచేసుకొనుటలోని మన ప్రవర్తనకు ఇది ఒక మాదిరిగా సహాయపడుతుంది. దీనిలోని సంఘటనలు నిజంగా జరిగాయి. ఈ వాస్తవమును మనము తెలుసుకోవాలని అవి మన జీవితములను దీవించాలని దేవుడు వీటిని ప్రేరేపించి, ఈ లేఖను మనకొరకు భద్రపరిచాడు!

తరువాత, ఇది, ఒక ఉద్దేశముతో కూడిన సందేశం. మన క్రైస్తవ జీవితములలో మార్పును తేగల సందేశం. మనలను గొప్ప క్రీస్తు అనుచరులనుగా చేయు సందేశం. ఇది మనలను నూతన పరచునటువంటి సందేశం! గొప్ప జీవితములను కలిగియుండుట ఎట్లు అనువాటిని గూర్చి మనము ఈ సందేశం నుండి నేర్చుకొనవచ్చును?

### దేవుని అంగీకరించు (1:1)

దేవుడు మనలను ఎల్లప్పుడు తన సృష్టిగా అంగీకరిస్తాడు. మనమాయనను మన సృష్టికర్తగా అంగీకరించవద్దా? అలా గుర్తించుట సరియైనది మాత్రమే కాదు కాని మనకు అది మంచిది కూడ. నిరంతరము దేవునిని, ఆయన ఉనికిని, ఆయన స్వభావాన్ని, మనలను గూర్చిన ఆయన ఆలోచనలను, ఆయన యెడల మన ప్రత్యుత్తరమునకై ఆయన కోరికలను –

వీటన్నింటిని ఎరుగుట మనకెంత ముఖ్యమైనది!

క్రైస్తవులు క్రొత్త నిబంధన పత్రికల ప్రారంభములను చదువినప్పుడు అవి అన్నియు ఒకే విధముగా పలుకుచున్నాయని మనమనుకుంటాం. తరచూ మనము ప్రారంభ వచనాలను చదువునప్పుడు అవి ఎంతో పరిచయం ఉన్నవిగా, యింతకు ముందు విన్నట్టుగా, అవి ఎంతో సులువుగా అర్థమయినట్టుగా మనం ఆలోచిస్తాం. వాటిని వివరముగా చదువుటలోని లేదా వాటిని ద్యానించుటలోని గొప్పతనమును మనము చూడకపోవచ్చు.

బైబిల్ దేవునిచే రాతరూపకమైన బయలుపాటు అని మనము తప్పక గుర్తుంచుకోవాలి. కేవలము బైబిలులో మాత్రమే దేవుడు ఏమి కోరుకొనుచున్నాడో వాటి అంతరదృష్టిని చూడగలము. కేవలము యిక్కడ మాత్రమే మనము మన జీవితాలకై ఖచ్చితమైన మార్గదర్శకత్వమును కనుగొనగలము. ఈ కారణము చేత, 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక బాగా పరిచయం ఉన్న మాటలతో ప్రారంభించిన ఒక పాత పత్రికయని ఆలోచించుట కంటె, క్రైస్తవులను దేవుడు నిజముగా ఏమి కోరుకొంటున్నాడో దానిని ఎరిగే ఒక అవకాశముగా ఈ రచనను చూడవలెను. ఇది ఎందుకు వ్రాయబడిందంటే, దేవుడు వాటిని చెప్పాలని కోరుకున్నాడు మరియు అవి మన పరిస్థితికి మేలైనవని దేవుడు ఎరుగును గనుక. దేవుడే థెస్సలొనీకయులతోను మరియు మనతోను మాట్లాడుచున్నాడు!

క్రైస్తవ రచయితలు మరియు పాఠకులకు "తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసు క్రీస్తునందున" (1:1) అను పదము మన జీవితములంతయు ఆయన పై ఆధారపడవలసినవని మనకు జ్ఞాపకము చేయుచున్నది. "మనమాయనందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము ఉనికిని కలిగియున్నాము" (అపొస్తలుల కార్యములు 17:28). దేవుడు మనతో ఉన్నాడు, మన ప్రక్కన ఉన్నాడు, మరియు మనలో ఉన్నాడు అనే వాస్తవముతో క్రైస్తవులు జీవించగలరు, మాట్లాడగలరు, మరియు పనిచేయగలరు. దేవునిని మరియు యేసును నిరంతరము ఎరుగుట దైవభక్తి గల జీవితమును జీవించునట్లు మనకు అనుదిన ప్రోత్సాహమును, ప్రేరణను ఇచ్చును, "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము" (ఫిలిప్పీయులకు 1:21ఏ) మరియు "ఇకను జీవించువాడు నేనుకాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" (గలతీయులకు 2:20బి) అని చెప్పినప్పుడు పౌలు అట్టి భావనను వ్యక్తపరిచాడు.

దేవునితో జీవించడము, ప్రతిగంట, ప్రతి దినము ఆయన సన్నిధిలో యుండుడనే ఈ భావనను మనము ఎలా అభివృద్ధి చేసుకొనగలము? క్రీస్తునందున మన సహోదరి మరియు సహోదరుల మధ్య దీనిని ఎలా ప్రోత్సాహించగలము? యితర దేవుళ్ళను ప్రక్కన పెట్టుట ద్వారా (1:9), "దేవునిని మరియు ఆయన వాక్యమును అంగీకరించుట" ద్వారా (2:13), క్రీస్తును అనుసరించువారిని అనుసరించుట ద్వారా (2:14), మరియు విశ్వాసముపై, నిరీక్షణపై మరియు వారి క్రియలకు ప్రేరణగా ప్రేమ పై (1:3) మనస్సుంచుట ద్వారా థెస్సలొనీకయులు దానిని చేసిరి.

దేవుడు తన ప్రజల కొరకు ఏమి కోరుకొనుచున్నాడు? పౌలు యొక్క మొదటి ఆలోచన, సహోదరులకు "కృపయు ... సమాధానమును" (1:1) వ్యక్తపరచుటయైయున్నది. రచయిత మనస్సులో ప్రధానమైన ఆలోచన యేమనగా, తాను మరియు దేవుడు వారిని గూర్చి ఏమని ఆలోచించారో థెస్సలొనీకయులు తెలుసుకోవాలనుకొనుటయే. ఈ నూతన క్రైస్తవులు దేవుని యొక్క దయ మరియు ఆదరణను కలిగియుండాలని పౌలు కోరుకొన్నాడు. థెస్సలొనీకయులకు

మరి అనేక ఆశీర్వాదములు కావలసియుండవచ్చు లేదా అవసరమైయుండచ్చు. కానీ ఈ రెండు గొప్పవిగా ఉన్నాయి.

పత్రిక యొక్క మొదటి వచనము క్రైస్తవులు ఒకరికొకరు ఎట్లు సహాయపడగలరో తెలుసుకొనుటకు ఒక ఉదాహరణను కూడ అందించుచున్నది. పౌలు ఒక ప్రోత్సాహకరమైన లేఖను వ్రాయుచున్నాడు. అటువంటి మాదిరిని అనుసరించుటలోని విలువను థెస్సలొనీకయులు గుర్తించిరి మరియు వారు వారియొక్క బోధకులను అనుకరించువారైరి (1:6). నీవు నీతోటి క్రైస్తవుని ప్రొత్సహించడానికి ముందు నీవెంతకాలము క్రైస్తవుడైయుండాలి? ప్రోత్సహించునటువంటి ఒక లేఖను వ్రాయడానికి నీవు ఎంతకాలము ప్రీచింగ్ స్కూల్‌కి వెళ్లాలి? ఇది ఒక నూతన క్రైస్తవుడుకూడ చేయగలుగునటువంటిది.

బైబిలు తరగతిలో పిల్లలు తమను శభాష్ అని ప్రేమతో వారి వీపు పై తట్టునట్లుగా దైవ సంబంధమైన ప్రోత్సాహముతో కూడిన నోట్స్‌ను వారు వారి తల్లిదండ్రుల కొరకు వ్రాయవచ్చు. పెద్ద వారు సంఘములోని యవ్వనస్థులకు తెలుపు కృతజ్ఞతలు వాక్య రూపములో వారిని అభినందించుచున్నామని వారికి చూపునట్లుగా వారికి వ్రాత పూర్వకముగా కృతజ్ఞతలను తెలుపవచ్చు. సంఘమునుండి వేరే ప్రాంతానికి వెళ్ళిపోయిన వారికి వారియొక్క మంచి పనులు మరిచి పోనివిగా యుండి యింకా అభినందనలు అని తెలుపుతూ వారికి నమ్మిక కలుగునట్లు నోట్స్ పంపించవచ్చు. క్రైస్తవులు యితర రాష్ట్రాలలో గాని దేశాలలో గాని గల తమ సహోదరి సహోదరులకు దేవుని దయను మరియు వారికొరకైన దేవుని శ్రద్ధను వ్యక్తపరస్తూ వారికి లేఖను వ్రాయవచ్చు.

బాగా పరిచయం ఉన్న ఈ వాక్యాలవంటి వాటినుండి ఒక జీవిత కాలానికి సరిపడే అన్వయింపును కనుగొనవచ్చు. ఆ విధముగా దేవుడు దీనిని గూర్చి ప్రణాళిక చేసాడు కాబట్టి మనము దీనిని చదువగలుగుతున్నాము, అర్థము చేసుకొనగలుగుతున్నాము, మరియు చేయగలుగుతున్నాము!

## దేవునికి కృతజ్ఞతలు చెల్లించుడి (1:2)

కృతజ్ఞతులై యుండుటయనేది క్రైస్తవుడైయుండుటలో భాగము. పౌలు, సిల్వాను మరియు తిమోతియు కృతజ్ఞత కలిగిన ఉపదేశకులు. వారు ఎల్లప్పుడు వారి ప్రార్థనలలో దేవునికి కృతజ్ఞతలు వ్యక్తపరిచిరి: “మా ప్రార్థనలయందు మీ విషయమై విజ్ఞాపనము చేయుచు, మీ అందరి నిమిత్తము ఎల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము” (1:2). వారు దీనిని ఉపదేశకుని జీవితములో భాగముగా తలంచిరి, కాని ఇది కేవలము ఉపదేశకులకు మరియు సువార్తికులకేనా? ఈ విలువైన పాఠము మనందరికి వర్తించును! ప్రతి క్రైస్తవుడు “దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతలు చెల్లించాలి” అని చెప్పబడింది (ఎఫెసీయులకు 5:20). “కృతజ్ఞతలు” అనేది తరచూ సాధారణంగా పిల్లలు ఉపయోగించాలని వారికి బోధిస్తు ఉండే మాట. క్రైస్తవులు కూడ “కృతజ్ఞతలు” తెలుపుట నేర్చుకొవలసినవారైయున్నారు. ఇది ఒక నాగరికతతో కూడిన సంభాషణ (ఇది నాగరికత!) అని కాదుకానీ, ఇది దైవసంబంధమైన వాక్కు.

కృతజ్ఞతలు చెల్లించుటయనే ఈ ఆలోచన క్రొత్త నిబంధన లేఖలలో చాల బాగా పరిచయమున్న ఆలోచన. ఇది మన ప్రార్థనలో తరుచూ ఉపయోగించే భాగమా? మన

జీవితాలలో, మన కుటుంబాలలో, మరియు మన సంఘాలలో కృతజ్ఞులమైయుండుటకు కారణము కొరకు మనము చూచుచున్నామా? మంచిదేదో దానిని గూర్చి ఆలోచించి తరువాత "కృతజ్ఞతలు" దేవా అనేటటువంటి అలవాటును కలిగియున్నామా? మంచి జరిగినప్పుడు దేవునికి కృతజ్ఞతలు తెలుపటానికి ఎంత ఆతృత కలిగినవారమైయుంటామో, అలాగే పరిస్థితులు చెడ్డవిగా మారి దేవుని సహాయంకొరకు చూస్తున్నప్పుడు కూడ అంతే ఆతృతతో దేవునికి కృతజ్ఞతలు తెలుపటానికి సిద్ధముగా ఉన్నామా? ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతలు తెలుపేటటువంటి ప్రజలుగా ఉందుము రండి!

2వ వచనములో ఏం జరుగుచున్నది? పౌలు, సిల్వాను మరియు తిమోతియు కేవలము కృతజ్ఞతా ప్రార్థనలు చేస్తున్నారా? కాదు, వారు ఎవరినిబట్టి కృతజ్ఞులైయున్నారో కూడ చెప్పుచున్నారు. కృతజ్ఞతా పూర్వకమైన ప్రార్థనలు దేవునిచే నిర్మించబడినాయి, ఆయనకు కృతజ్ఞతలు వ్యక్తపరచు మార్గముగానే కాక, ఒకరితో ఒకరు మన సంబంధాలను వృద్ధి చేసుకొనే ఒక మార్గముగా కూడ నిర్మించాడు. మనము సహోదరులను గూర్చి ప్రార్థించిన తరువాత దానిని గూర్చి వారికి తెలుపవలసినవారమైయున్నాము. "నేను నీకొరకు ప్రతిరోజు ప్రార్థించుచున్నాను"! అని చెప్పినట్టయితే ఇబ్బంది పడుచున్నవారికి, నిరుత్సాహపడుచున్నవారికి, బలహీనమైన ఆత్మలకు ఎంత సహాయము అందించబడునో వారు ఎన్నడును, "నన్ను ఎవరు పట్టించుకోరు" అని ఖచ్చితముగా అనలేరు.

సంఘములో చేయుటకు ప్రతి ఒక్కరికి పని కలదు. ఈ గొప్ప పనిని అనగా ప్రార్థించేటటువంటి పనిని ప్రారంభించడానికి మనము నాయకులమో, బోధకులమో లేదా పెద్దవారమో అయి యుండవలసిన అవసరం లేదు. నేడే మనము ఆ పనిని ప్రారంభించవచ్చు!

## దైవభక్తితో కూడిన జీవితములను అభినందించుడి (1:3)

కృతజ్ఞత చెల్లించుటయనేది యథార్థమై యుండవలెను. మనము కేవలము ఆజ్ఞను అనుసరిస్తున్నామా లేదా మనము వేటిగూర్చియైతే కృతజ్ఞులమైయున్నామో ఆ మంచి క్రియలను తిరిగి జ్ఞాపకము చేసుకొనుచున్నామా? థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికలో "మీ ప్రయాసమును, మన ప్రభువైన యేసుక్రీస్తునందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును" (1:3) అని పౌలు వివరించిన విధానములో ప్రార్థన చేయునట్లు అతనిని ప్రేరేపించినదాని గూర్చి పౌలు ఏమి ఆలోచించాడు. ఈ క్రైస్తవుల మంచి క్రియలను గూర్చి మరియు వారి యొక్క వైఖరిని గూర్చి ఆలోచించి, వాటిని గూర్చి ఆయన ప్రార్థన చేసినప్పుడు దేవునితో మాట్లాడాడు. క్రైస్తవులుగా, మన "ఆలోచనా" జీవితాలు మన ప్రార్థనా జీవితాలను ప్రభావితము చేస్తాయి. మన ప్రార్థనలను మెరుగుపరచుకొనుటకు మనము తప్పక మన ఆలోచనలపై ఆసక్తిని కలిగియుండవలెను.

సాధారణముగా మనము కోపమును, అవిధేయతను, అక్రమమును తొలగించుట ద్వారా మన ప్రవర్తనకు శిక్షణ యిస్తూ కేవలము మంచిని మాత్రమే చేసేటప్పుడు కొన్నిసార్లు మనము మన మనస్సులకు శిక్షణను యిచ్చుటకు మనం ఆలోచించం. "మనస్సును నియంత్రించుట" అనేది యితరుల ద్వారా కాక మనకు మనమే దేవుని యొక్క ఆదేశాలకు అనుగుణంగా ఆలోచించడం బైబిల్ యొక్క ఆలోచనయైయున్నది. వాక్యమును "ధ్యానించుడి" లేదా "మీ

మనస్సును దేవునిపైన నిలుపమని" చెప్పినప్పుడు మనము క్రమ శిక్షణను కలిగియుండుటకు లేదా మన ఆలోచనలు మరియు వైఖరిని మెరుగు పరచుకొనుటకు మన మనస్సులకు శిక్షణ యిచ్చుటకు ప్రోత్సహించబడ్డాము.

మనమెలాంటి ఆలోచనలను కలిగియుండాలని దేవుడు కోరుకొనుచున్నాడు? "యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు" అని కీర్తనల రచయిత అంటున్నాడు (కీర్తనలు 1:2) అని చెప్పబడింది. "మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి" అని పౌలు చెప్పాడు (ఫిలిప్పీయులకు 4:8). మనము మన తోటి క్రైస్తవుల జీవితములలోని మంచిని చూడవలెను, వాటిని గూర్చి ఆలోచించుడి, దాని గూర్చి ప్రార్థించుడి, మరియు ఆ తరువాత వాటిని పంచుకొనండి. అవి మనకు సహకరించును మరియు మనము ఎవరి జీవితాలను తాకుదుమో వారి జీవితాలకు సహాయపడగలవని దేవుడు చెప్పాడు.

## దేవునితో మీకు గల సంబంధము పై ధ్యానించుడి (1:4)

దేవుడు మనలను గూర్చి ఏమని ఆలోచించుచున్నాడు? దానిని మనమెలా కనుగొనగలము? థెస్సలొనీకయా సంఘములో ఉన్నవారిని గూర్చి ఆయనేమి ఆలోచించాడో చదవండి. 4వ వచనము దేవుడు వారిని గూర్చి చేసిన రెండు ఆలోచనలను అందించుచున్నది: దేవుడు వారిని ప్రేమించాడు, మరియు ఎన్నుకున్నాడు. దేవుడు క్రైస్తవులను ప్రేమించునని మరియు ఆయన మనలను ఎన్నుకున్నాడని మనకు తెలుసు. "ఆ వ్యక్తి ప్రేమించడం చాలా కష్టము," లేదా బహుశ "క్రైస్తవుడిగా యుండుటకు నేను ఆ వ్యక్తిని ఎంచుకొనలేను" అని కొన్ని సార్లు మనము అనుకుంటాము. కొరింథీ సంఘములో సహోదరుల మధ్య విరోధము ఉన్నప్పుడు వారు ఒక్క శరీరముగా యుండుటకు ప్రోత్సహించబడి ఈ విధముగా చెప్పబడిరి, "... దేవుడు అవయవములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను" (1 కొరింథీయులకు 12:18). తన కుటుంబములో ఉంచినవారినిబట్టి దేవుడు సంతోషించుచున్నాడు!

మనమాయనను సేవించుటకు ప్రయత్నించుటలో యథార్థులమైయుంటే, మనము ప్రజలపై ఆయన దృష్టికోణమును అంగీకరించి ఆయన దృక్పథమును అనుసరించ ప్రయత్నము చేస్తాము. "నేను ఆ వ్యక్తిని ఎన్నుకొనకపోయినప్పటికి దేవుడు ఎన్నుకొన్నాడు. ఆయనకు మేలైనది తెలుసు. దేవుడు ఆ వ్యక్తిని ఎన్నుకున్నాడు కాబట్టి ఆ రీతిలో అతనిని ఆదరించడానికి నేను ప్రయత్నిస్తాను" అని మనము చెప్పెదము. ఒకడు సహోదరుడుగా ఆదరించబడటానికి అర్హుడు కాడని మనము ఎన్నడును అనుకొనకయుందుము. దానికి బదులు మనము దీనిని గుర్తుంచు కొనవలసినవారమైయున్నాము, "మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరముచొప్పుననే పునర్జన్మ సంబంధమైన ..." (తీతు 3:5ఎ). మనము రక్షణకు అనర్హులమైయుండగానే దేవుడు మనలను రక్షించెనని గుర్తుంచుకొనండి. అప్పుడు యితరులు ఎలా ఆదరించబడుటకు అర్హులో అలా ఆదరించక, దేవుడు ఎలా ఆదరిస్తాడో అలా ఆదరింతుము – దయతో.

## దేవుని సందేశమునకు స్పందించుడి (1:5)

దేవుడు మనతో తన సందేశము ద్వారా సంభాషించుచున్నాడు. తనను తాను ఒక సందేశము ద్వారా బయలుపరుచుకున్నాడు. ఒక సందేశము ద్వారా ఆయన రక్షణావకాశమును యిస్తున్నాడు. ఒక సందేశము ద్వారా ఆయన మనలను తన ప్రజగా నడిపించుచున్నాడు. ఆయన సందేశమునకు మనమెట్లు స్పందించుచున్నామో అది ఆయనపట్ల మనకున్న గౌరవమును లేదా గౌరవము లేకపోవుటను ప్రదర్శించును.

5వ వచనము దేవుని సందేశమును గూర్చి రెండు ఆలోచనలను కలిగియుంది. మొదటిదేమనగా, సువార్తయనేది "వాక్యరూపములో" మనకు వచ్చింది. రెండవది, సువార్తయనేది "శక్తితోను, మరియు పరిశుద్ధాత్మతోను మరియు నిశ్చయత్వముతోను వచ్చినది." తన సువార్త వ్యాప్తిచెందుటకు దేవుడెట్లు ఉద్దేశమును కలిగియున్నాడో దానిని గూర్చి ఈ రెండు ఆలోచనలు కొంత బయలుపరుచుచున్నాయి.

మొదటి ఆలోచనయేమనగా, సందేశము ప్రకటించబడినప్పుడు సువార్త వ్యాప్తిచెందుతుంది. సత్య సువార్త సందేశము ప్రజల జీవితములకు చేరవలసినదైయుండినట్లైయితే దేవుని సందేశము సత్యమైన మరియు ఖచ్చితమైన వాక్యములలో బోధించాలి. మనము యితరులు చెప్పిన వాటిపై లేదా వారి జీవితాలపై ఆధారపడితే, ప్రజలు స్వీకరించిన సందేశములో అసంపూర్ణత ఉండును. సందేశము పరిపూర్ణమైనదా కాదా అని మనమెప్పుడూ చెప్పలేము. కాబట్టి, సువార్త ప్రకటించుటయనేది అప్పటికి యిప్పటికి అవసరమైనది. సువార్త అనేది దేవుని గూర్చి మనుష్యుని ఆలోచన కాదు, అయితే మానవునికి దేవుని సందేశమైయుంది. మనము "దేవునియొక్క సంగతులను తెలుసుకొనుటకు ఉపయోగపడేలా ఆత్మ తనకు వాక్యము యిచ్చినదని" పౌలు బయలుపరిచినాడు (1 కొరింథీయులకు 2:11–13). థెస్సలొనీకయులు సందేశమును వినినప్పుడు వారు "మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించిరి" (1 థెస్సలొనీకయులకు 2:13).

అదేవిధముగా, సువార్త "శక్తితోను, పరిశుద్ధాత్మతోను మరియు సంపూర్ణ నిశ్చయత్వముతోను" వచ్చినది. ఇది "శక్తి అంటే ఏమిటి? మరియు అది ఎలా ప్రదర్శించబడినది?"; "పరిశుద్ధాత్మ ఏమి చేసింది?"; "సంపూర్ణ నిశ్చయత్వము బోధించువారికా మరియు వినువారికా?" అనే ప్రశ్నలను లేవనెత్తినది. 5వ వచనము యొక్క చివరి భాగము ఈ ప్రశ్నలకు సమాధానమును తెలుపుటకు ఒక విలువైన అంతరదృష్టిని మనకు అందించుచున్నది, "మీ నిమిత్తము మేము మీయెడల ఎట్టివారమై యుంటిమో" అనునది శక్తి, పరిశుద్ధాత్మ మరియు సంపూర్ణ నిశ్చయత యొక్క ప్రదర్శనయైయున్నది. ఈ విగ్రహారాధికులైనవారు బోధకుల జీవితములను చూచినప్పుడు, అవి సువార్త అంగీకరించులాగున వారికి సహాయపడ్డాయి. వీటిలో అద్భుతమైన పరిశుద్ధాత్మ శక్తి ద్వారా చేసిన అద్భుతములు మాత్రమే కాక, దైవభక్తితో కూడిన జీవితముల ఆత్మీయ శక్తికూడ వారు చూపిన వాటిలో కలవు.

సువార్తికుడైన బాబ్ అబ్నే మరియు యితరులు 1993లో అల్బేనియా వెళ్ళినప్పుడు, ఆయన ఒక యవ్వనస్థుడుకి సువార్త సందేశమును బోధించే అవకాశమును పొందాడు. కొంతమంది క్రైస్తవులతో కలసి చదివిన తరువాత యవ్వనస్థుడు యిలా అన్నాడు, "మీరు యితర మతస్థులైన ముస్లిం, మరియు కథోలిక్‌లకంటె భిన్నంగా ఉన్నారు." ఆ విభిన్నత

ఏమటని బాబ్ అడిగినప్పుడు, "మీరు ఒకరినొకరు ప్రేమించుచున్నారు" అని ఆ యవ్వనస్థుడు సమాధానమిచ్చాడు. క్రైస్తవులనుండి ఆయన స్వీకరించిన శక్తివంతమైన సందేశమిదే. ఈ ప్రేమ శక్తిని సువార్తలో భాగముగా క్రైస్తవులైన వారందరికి యేసు వాగ్దానము చేసాడు. "మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను" (యోహాను 13:35). వాక్యము బోధించునప్పుడెల్లా ఈ సందేశమును ప్రదర్శించవలెను.

### ముగింపు

సహోదరి సహోదరుల యొక్క ఆత్మీయ క్షేమముకొరకు అక్కరను చూపడం; కృతజ్ఞతా పూర్వకముగా వారికొరకు ప్రార్థన చేయటం; వారిని గూర్చి మనము చేసిన ప్రార్థనలను గూర్చి వారికి తెలుపుట, దేవుని ప్రేమను వారికి దృడపరచడం వంటివన్ని కృతజ్ఞత కలిగిన దేవుని అనుచరుడుగా యుండుటలోని భాగము. ఇవన్ని చేయుట ద్వారా దేవుడు ఎలా ఉండునో మరియు ఆయన తన ప్రజలు ఎట్లు ఆదరించబడాలని కోరుకుంటున్నాడో మనకు మరియు యితరులకు జ్ఞాపకము చేయును. మనము దేవునిని అభినందించినప్పుడు, మనము యితరులకు ఉపయోగపడు ఈ అభినందనను తెలుపుదాము. ప్రారంభ క్రైస్తవుల యొక్క నడిపింపును వెంబడించుదాం!